# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 25 అక్టోబర్ 2024

Digital Edition


# అందరూ జైలుకే


## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలోని ముఖ్యులపై ఫైల్స్ సిద్ధమయ్యాయి అని ఆయన బాంబు పేల్చడం జరిగింది.నవంబర్ ఒకటో తేదీ నుంచి నవంబర్ 8వ తేదీ లోపు అందరూ జైలుకే వెళతారని హెచ్చరించారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. తమ ప్రభుత్వం వద్ద పక్క ఆధారాలు ఉన్నాయని%ా% గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను కచ్చితంగా వెలికి తీస్తామని హెచ్చరించారు.రెండు మూడు రోజుల్లోనే బాంబు లాంటి వార్త రాబోతుందని ఆయన తెలిపారు. దీపావళి కంటే ముందే పొలిటికల్ బాంబులు పేలుతాయని ఆయన%ా% వ్యాఖ్యానించారు. ఒకటి రెండు రోజు ల్లోనే పొలిటికల్ బాంబులు పేలబోతున్నట్లు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎంతటి వాళ్ళైనా తప్పు చేస్తే తప్పించుకోలేరని ఆయన వ్యాఖ్యానించారు. పక్క ఆధారాలతో ఫైల్స్ అన్ని సిద్ధమయ్యాయి అని బాంబు పేల్చారు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

# సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ,, కోటి విరాళం


ప్రజా గొంతుక డెస్క్ కొద్ది రోజుల క్రితం తెలంగాణ కురిసిన భారీ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లింది. ముఖ్యంగా మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో భారీ నష్టం సంభవించింది. ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. అటు ఏపీలో కూడా భారీ వర్షాలతో ప్రజలు నష్టపోయారు. ఈ నేపథ్యంలోనే పారిశ్రామికవేత్తలు, టాలీవుడ్ ప్రముఖులు విరాళాలు ప్రకటించారు. తెలంగాణతో పాటు ఏపీకి కూడా విరాళాలు ప్రకటించారు. ఆ తర్వాత ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల వద్దకు వెళ్లి చెక్కులు అందిస్తున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. కోటి అందించింది.బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్ గురువారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. కోటి రూపాయల చెక్కును అందించారు. కొద్ది రోజుల క్రితం లార్సెన్ అండ్ టూబ్రో(%ాడు%) సీఎం రిలీఫ్ ఫండ్ కు భారీ మొత్తంగా విరాళం అందించింది. కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ. 5.5 కోట్లు అందించారు.



మెగాస్టార్ చిరంజీవి, ఆయన కుమారుడు రామ్ చరణ్ కలిసి ఇరు రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే.

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్:

ప్రజా గొంతుక డెస్క్ సింగరేణి కార్మికులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లించనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందుకోసం సింగరేణి సంస్థ రూ. 358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ బలరామ్‌ను ఆయన ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం సమీక్ష జరిపారు. అనంతరం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కంటే ఇది రూ. 50 కోట్లు అధికం కావడం గమనార్హం. రేపు (శుక్రవారం) మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ. 93,750 అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40 వేల మందికిపైగా కార్మికులకు ఈ బోనస్ అందించనుంది.ఏడాది కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. కాగా, ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ. 796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండి బలరామ్ తెలిపారు.2023-24 ఏడాదిలో సింగరేణికి రూ. 4701 కోట్లు లాభం వచ్చిందని ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ. 796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ. 1.90 లక్షలు బోనస్ వస్తుందన్నారు.సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అంతేగాక, ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది కంటే రూ. 20 వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. కాగా, సింగరేణిలో మొత్తం 41,837 మంది పర్మినెంట్ ఉద్యోగులున్నారు. వీరితోపాటు కాంట్రాక్ట్ వర్కర్లుగా 25వేల మంది పనిచేస్తున్నారు.






# చంద్రబాబు తెలంగాణకు రావద్దు

ప్రజా గొంతుక డెస్క్ తిరుమలలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల సిఫారసు లేఖలను అనుమతించకపోతే..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణకు రావాల్సిన అవసరం లేదని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో అనిరుధ్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రోళ్లకు మన దగ్గర ఆస్తులు కావాలట. మొన్ననే రూ. 15 వేల కోట్లు తీసుకున్నారు.. అయినా కూడా మనం ఏం అనలేదు. మన ఆస్తులు కావాలి కానీ.. తిరుమలలో మనకు హక్కు లేదట. తిరుమల ముందు తమిళనాడు వాళ్లది ఉండే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా అవతరించిన తర్వాత ఇక్కడ తెలుగు మాట్లాడే వారు ఎక్కువగా ఉన్నారని చెప్పి.. తిరుమలను ఆంధ్రప్రదేశు ఇవ్వడం జరిగింది. మనం విడిపోయాక మన సిఫారసు లేఖలు చెల్లవట. కానీ మన ఆస్తులు కావాలట. ఎమ్మెల్యేలందరం కలిసి వీఐపీ లెటర్లు చెల్లేలా ఒత్తిడి తీసుకొస్తాం. లేదంటే చంద్రబాబు నాయుడు మన తెలంగాణకు రావాల్సిన అవసరం లేదు. ఆస్తుల కోసం, వ్యాపారం కోసం వస్తారు కానీ తిరుమలలో మనకు గౌరవం కల్పించరట. ఆ దేవుడే మీకు బుద్ధి చెప్తారని ఆశిస్తున్నాను అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# అమరావతికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు

## కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్..!

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ రాజధాని అమరావతికి కేంద్రం ఇవాళ మరో బిగ్ న్యూస్ చెప్పింది. ఇవాళ జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో అమరావతి రాజధానికి ఇతర రాష్ట్రాలతో కనెక్టివిటీకి వీలుగా కొత్త రైల్వే రైన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది. ఇందులో భాగంగా కృష్ణానదిపై సైతం మరో వంతెన నిర్మించనున్నారు. దీంతో అటు హైదరాబాద్, ఇటు బెంగళూరు, చెన్నైకి కనెక్టివిటీ రాబోతోంది. దీంతో కూటమి సర్కార్ పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.అమరావతి రాజధానిలో 57 కిలోమీటర్ల పొడవున రూ.2245 కోట్లతో నిర్మించే కొత్త రైల్వే రైన్ కు కేంద్ర కేబినెట్ ఇవాళ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజదాని పరిధిలోకి వచ్చే ఎర్రబాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త లైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది.ఇందులో భాగంగా కృష్ణానదిపై 3.2 కిలోమీటర్ల మేర రైల్వే వంతెన కూడా నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చబోతోంది.వాస్తవానికి ఈ ఏడాది బడ్జెట్ లోనే కేంద్రం గుంటూరు డివిజన్ పరిధిలోని రైల్వే ప్రాజెక్టులకు రూ.1100 కోట్ల మేర కేటాయింపులు చేసింది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా 106 కిలోమీటర్ల పొడవున రైల్వే మార్గం ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగాయి. ఇందులో ఎర్రబాలెం-నంబూరు మధ్య 55.8 కిలోమీటర్ల మార్గం, అమరావతి-పెదకూరపాడు మధ్య 24.5 కోట్ల మేర, సత్తెనపల్లి-నరసరావుపేట మధ్య 25 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు చేసే రైల్వే మార్గాల డీపీఆర్ కు కూడా ఆమోదించారు. దీనికి రూ.2679 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో ఎర్రబాలెం-నంబూరు మార్గానికి కేబినెట్ మోక్షం లభించింది.





# ప్రేమతో రూ 200 కోట్లు

## నీకు కృతజ్ఞత లేదు - షర్మిలకు జగన్ లేఖ..!!

ప్రజా గొంతుక డెస్క్ వైఎస్ కుటుంబంలో ఆస్తుల వివాదం రచ్చకెక్కింది. మాజీ సీఎం జగన్ .. వైఎస్ షర్మిల మధ్య పంచాయితీ కోర్టులకు చేరింది. ఇద్దరి మధ్య లేఖల యుద్ధం సాగుతోంది. తాజాగా జగన్ - షర్మిల మధ్య సరస్వతి పవర్ షేర్ల వివాదంలో జగన్ కేసు దాఖలు చేసారు. ఈ వివాదంపై జగన్ కు షర్మిల రాసిన లేఖను టీడీపీ బయట పెట్టింది. ఇక..ఇదే సమయంలో తమ ఇద్దరి మధ్య ఆస్తి - రాజకీయ విభేదాల పైన షర్మిలకు జగన్ లేఖ రాసారు. అందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు.మాజీ సీఎం జగన్ తన సోదరి షర్మిలకు రాసిన లేఖలో తనను విభేదించిన అంశంతో పాటుగా తాను ఆర్దికంగా చేసిన లావా దేవీల గురించి వివరించారు. తనను రాజకీయంగా వ్యతిరేకించటం తో పాటుగా వ్యక్తిగత ప్రతిష్ఠ దెబ్బ తీసేలా వ్యవహరించావని పేర్కొన్నారు. బహిరంగంగా తప్పుడు ప్రకటనలు చేసావంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. అసత్యాలు చెప్పావని పేర్కొన్నారు. షర్మిల చేసిన చర్యలు తనను బాధించాయని జగన్ తన లేఖలో వివరించారు. ఈ కారణంగానే సరస్వతి పవర్ కంపెనీలో గిఫ్ట్ డీడ్ కింద రాసిచ్చిన వాటాలను వెనక్కు తీసుకుంటున్నట్లు జగన్ తన లేఖలో స్పష్టం చేసారు.నాన్న సంపాదించిన, వారసత్వంగా సంక్రమించిన ఆస్తుల్ని ఆయన బతికి ఉన్న సమయంలోనే ఇద్దరికీ సమానంగా పంచారని జగన్ తన లేఖలో గుర్తు చేసారు. ఆ తరువాత తన సొంత శ్రమ, పెట్టుబడితో వ్యాపారాలు మొదలు పెట్టానని చెప్పుకొచ్చారు. వాటికి వారసత్వంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఎంతో ప్రేమ, ఆప్యాయతతో కొన్ని ఆస్తుల్ని షర్మిల పేరిట బదిలీ చేసానని జగన్ వివరించారు. అమ్మ పేరిట కూడా కొన్ని షేర్లు రాసిచ్చానని వివరించారు. న్యాయ పరమైన చిక్కులు తొలిగాక భవిష్యత్తులో ఆ ఆస్తులు షర్మిలకు చెందేలా ఒప్పందం చేసినట్లు గుర్తు చేసారు. అవి కాకుండా తన చెల్లికి నేరుగా, అమ్మ ద్వారా గత దశాబ్ద కాలంగా రూ 200 కోట్లు ఇచ్చానని షర్మిలకు రాసిన లేఖలో జగన్ వెల్లడించారు. ఇదంతా ప్రేమతోనే చేసానని చెప్పారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో గ్రామ మాజీ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో,

చేగుంట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 24:మెదక్ జిల్లా.చేగుంట మండలం, చందాయిపేట గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో గ్రామ స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్ చేతుల మీదుగా తుమ్మ జనాభాయ్ కుటుంబ సభ్యులకు సీఎం అర్ ఎఫ్ చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు స్వామి గౌడ్, బుడ్డా మహేష్, నీరుడి మహేష్, నర్సింలు, మదన్మోహన్ పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 17 జట్టుకు కెప్టెన్ తరుణ్ తేజ్.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 24:**

మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన తరుణ్ తేజ్ ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 17 జట్టుకు కెప్టెన్ గా ఎన్నికైన సందర్భంగా దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భవనగారి శ్రీనివాస్ శాలువాతో సత్కరించడం జరిగింది. త్వరలో పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కొరకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాష్ట్రస్థాయిలో సత్తా చాటి విజయం సాధించి దొంతి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరుకుంటున్నా గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి ఆనంద్, నీరుడు మురళి, నీరుడు రవి, చాకలి రాజు తదితరులు పాల్గొన్నారు.



# 80 వేల మార్క్ దాటిన బంగారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ముఖ్యంగా గత వారం రోజులుగా బంగారం వెండి ధరలు భారీగా పెరుగుతూ వస్తున్నాయి. గోల్డ్ ధర 80 వేల మార్క్ దాటేసింది. గుడ్ రిటర్న్స్ వెబ్సైట్ ప్రకారం.బులియన్ మార్కెట్లో బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడిపై రూ.400 పెరిగి.. రూ.73,400గా నమోదైంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.430 పెరిగి.. రూ.80,070గా కొనసాగుతోంది. గోల్డ్ ధర 80 వేలు దాటడంతో కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. బంగారం ధర 80 వేలు మార్క్ దాటేయగా..సిల్వర్ కూడా అదే బాటలో దూసుకుపోతోంది. ప్రస్తుతం లక్ష మార్క్ దాటేసి.పరుగులు పెడుతోంది. ఈరోజు బులియన్ మార్కెట్లో కిలో వెండిపై రెండు వేలు పెరిగి.. లక్షా నాలుగు వేలుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్,విజయవాడ, విశాఖలో కిలో వెండి లక్షా పన్నెండు వేలుగా నమోదైంది. బెంగళూరులో మాత్రం 99 వేలుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి బంగారం,వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ఆకాశానికి వెండి రేటు.గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన వెండి సోమవారం మరో ఉన్నత శిఖరాలపైన ముగిసింది. నాణేల తయారీదారులతోపాటు పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.5,000 అధికమై చారిత్రక గరిష్ఠ స్థాయిని తాకింది. ఒకేరోజు ఇంతటి స్థాయిలో పెరగడం కూడా ఇదేతొలిసారి కావడం విశేషం. గత శుక్రవారం రూ.94,500గా ఉన్న కిలో ధర సోమవారానికి రూ.99,500కి చేరుకున్నది. త్వరలో లక్ష రూపాయలకు చేరుకునే అవకాశాలున్నాయని ట్రేడర్లు వెల్లడిస్తున్నారు.

# తిరుమలకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్యాకేజీ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



తిరుమలలో కొలువై ఉన్న శ్రీవేంక టేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఏపీటీడీసీ ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది.విజయవాడ నుంచి ప్రతి రోజూ రాత్రి 11 గం టలకు హైటెక్/ఏసీ స్లీపర్ కోచ్ బస్ బయలుదేరి తిరుపతి చేరుకుంటుంది. అక్కడ ఫ్రెషప్ అయ్యేందుకు రూమ్ ఏర్పాటు చేస్తారు. అనంతరం ప్రయాణికులకు అల్పాహారం అం దజేస్తారు.ఆ తరువాత ఓ గైడ్ భక్తులందరిని తిరుమలకు తీసుకువెళ్లి తలనీలాలు ఇచ్చేందుకు సహకరిస్తారు. అనంతరం వారందరికీ ప్రత్యేక దర్శన మార్గంలో శ్రీవారిని దర్శించుకునే సౌకర్యం కల్పిస్తారు. స్వామివారి దర్శనానం తరం తిరుమలలోని ఏపీ టూరిజం సంస్థకు చెం దిన రెస్టారెంట్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేస్తారు.అనంతరం తిరుపతిలో వేంచేసి ఉన్న శ్రీప ద్మావతి అమ్మవారి దర్శనం చేయిస్తారు. తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తిలో రాత్రి భోజనం అందిస్తారు.అక్కడ నుంచి బయలుదేరి తెల్లవారు జామున విజయ వాడకు చేరుకుంటారు.ఈ ప్రత్యేక ప్యాకేజీలో పెద్దవారికి రూ.3,970, పిల్లలకు రూ.3,670లుగా టికెట్ ధరను నిర్ణయించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లేందుకు రిజర్వేషన్ కోసం 9440251775, 9848007025మొబైల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు. అలాగే వెబ్సైట్ ద్వారా రిజర్వేషన్ చేయించుకోవచ్చని పేర్కొన్నారు. ఆగస్ట్ 6వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ ప్యాకేజీకి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, ఏపీటీడీసీ ఉన్నతాధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

# గ్రూప్ 1 విద్యార్థుల ఆవేదనపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలో గ్రూప్ 1 విద్యార్థుల ఆవేదనను ప్రభుత్వం ఆలోచింపజేసి వారికి న్యాయం చేయాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ కంటే కేశవ గౌడ్ కోరారు. ఆయన విద్యార్థుల పరీక్షల విషయమై విలేకరులతో మాట్లాడారు. ఈ పరీక్షలను వాయిదా వేయాలని విద్యార్థులు ఆందోళనలు చేస్తుంటే వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం పరీక్షలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయటం సరైనది కాదన్నారు. టిఎస్పిఎస్సి సూచనలతో పరీక్షలను పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని, వాటిని మరోసారి పునరాలోచించుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు భంగం కలిగించే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు.విద్యార్థులకు తమ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాసి బుడ్డయ్య. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కుక్కల నాగేశ్వరరావు గౌడ్. తల్లాడ వెంకటేశ్వర్లు. పార్టీ.వూకే.ముత్తయ్య దోర.నూప. శ్రీరామ్. పూనం. నరేష్.ఇన్చార్జిలు, తంగెళ్ళముడి శ్రీనివాసరావు.మండల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి

## సూపర్ బోల్ ఫ్లష్ క్షేత్ర స్థాయిలో పదర్శన





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా జిల్లా అక్టోబర్ 24ం : మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని బియ్యల సుధాకర్ పంట సేను లో గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లష్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలన సేల్స్ ఆఫీసర్ ఎస్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన కంపెనీ ప్రతినిధి ఏ ఎస్ ఎం గాలి రవీందర్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి జీ కె సూపర్ బోల్ ఫ్లష్ అనే రకం ఏపుగా పెరిగి ఎక్కువ కొమ్మలు కలిగి వుండి,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో రసం పీల్చు పురుగుల నుండి సమర్థ వంతముగా తట్టుకోనే శక్తితో,ప్రతి కూల పరిస్థితిలోను తట్టుకోని మరల మరలా గూడపూత కాయలు వచ్చే లక్షణాలు కల్గివుంటుంది,వర్షాధారము,నీటీపారుదల క్రింద సాగుకు అనువైనది,పెద్ద పెద్ద కాయలతో చక్కటి కాపుతో వుండటం వల్ల పత్తి తియడం సులువు,ఇలా వుండటం వల్ల రైతులకు ఎక్కువ లాభం అని తెలిపారు.ఈ కార్యక్రమానికి 76 మంది రైతులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 17 జట్టుకు కెప్టెన్ తరుణ్ తేజ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 24:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన తరుణ్ తేజ్ ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 17 జట్టుకు కెప్టెన్ గా ఎన్నికైన సందర్భంగా దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భవనగారి శ్రీనివాస్ శాలువాతో సత్కరించడం జరిగింది. త్వరలో పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కొరకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాష్ట్రస్థాయిలో సత్తా చాటి విజయం సాధించి దొంతి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరుకుంటున్నా గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి ఆనంద్, నీరుడు మురళి, నీరుడు రవి, చాకలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

గుర్రంపోడు మండలం కోయిగూరోని బావిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, ధాన్యం విక్రయించిన 2రోజుల్లో ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని వారన్నారు. జిల్లా వ్యాప్తంగా 325 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,సన్న ధాన్యం కొనుగోలుకు మరో 82 కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, తాలు లేకుండా చూసి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ శైలజ, ఏఓ మాధవ రెడ్డి, ఏపీఎం యాదయ్య, సీసీ శేఖర్, ఆర్ ఐ లు సైదులు, ప్రతాప్, ఏఈఓ రామాంజనేయులు, ఐసిడి సూపర్వైజర్ ప్రమీల, కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 17 జట్టుకు కెప్టెన్ తేజ్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 24:మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన తరుణ్ తేజ్ ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 17 జట్టుకు కెప్టెన్ గా ఎన్నికైన సందర్భంగా దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భవనగారి శ్రీనివాస్ శాలువాతో సత్కరించడం జరిగింది. త్వరలో పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కొరకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాష్ట్రస్థాయిలో సత్తా చాటి విజయం సాధించి దొంతి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరుకుంటున్నా గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి ఆనంద్, నీరుడు మురళి, నీరుడు రవి, చాకలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 24:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత, బీసీ నాయకులు,బండారి గంగాధర్ మరియు బిజిఆర్ యువసేన సభ్యులు శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం జరిగింది. మన గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు పాడిపంటలు బాగా పండాలని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, పెద్దపులి మహేష్, బండారి సాయి కిరణ్,బోను సాయి కిరణ్,



పెద్దపులి సాయి కిరణ్,బండారి క్రాంతి, గాండ్ల దాసు, పెంటమరాజ్, సంతోష్, బోను స్వామి,చాకలి మహేష్, బోను విక్రమ్ పిల్లి మణికంత,గుర్రాల భూపాల్, బబ్బురి శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డ్రాగన్ ఫ్రూట్స్ పంటపై అవగాహన కలిపించాలి

## జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్. అక్టోబర్ 24.24.

సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున మాచారెడ్డీ మండల కేంద్రంలోని డ్రాగాన్ పండ్లతోట, కొత్త పల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట్ లోని వరి ధాన్యం కేంద్రం, మాచారెడీ లోని సారీ సెంటర్, లక్ష్మీ రావుల పల్లి లోని డైరీ ఫాం





లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ సాగు పై రైతులను ప్రమోట్ చేయాలని సూచించారు. కేవలం 45 రోజుల్లోనే పంట దిగుబడి వస్తుందని అన్నారు, తన ఎకరం పొలంలో పండిస్తున్న పంటను 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్ ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు సంపాదించామని లబ్ధిదారు యాసీన తెలిపారు. మహిళా సంఘం నుండి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి లోని పట్టు పురుగుల యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అదే గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుండి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేసున్ననని తెలిపారు. సంవత్సరానికి సుమారు 5 నుండి ఆరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నమని , తన కుటుంబ సభ్యులే పనులు చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం సోమార్ పేట్ లో ఐ.కే. పి. వారిచే వరి ధాన్యం కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని ఆర బెట్టి కేంద్రానికి తీసుకు వచ్చే విధంగా రైతులకు తెలియజేయాలని అన్నారు . గోదాం నిర్మాణానికి మహిళా సంఘానికి భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మాచా రెడ్డి గ్రామంలో మహిళా సంఘం నుండి, బ్యాంక్ లింకేజ్ క్రింద 3.75 లక్షల రుణం తీసుకొని సారీ సెంటర్, చెప్పుల దుకాణం నడిపిస్తున్న తస్లీమా బేగం దుకాణాన్ని కలెక్టర్ సందర్శించి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ రావుల పల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా సంఘం నుండి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజూ 12 లీటర్ల పాలు తీస్తున్న మని, ప్రతీ పది రోజులకు రు. 7500/- సంపాదిస్తున్న మని తెలిపారు.బ్యాంకు లింకేజ్ క్రింద తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహ రావు , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ , తదితరులు పాల్గొన్నారు.

# టీ20ల్లో ప్రపంచ రికార్డు సృష్టించిన జింబాబ్వే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా


టీ20ల్లో ప్రపంచ రికార్డు సృష్టించిన జింబాబ్వే టీ20 క్రికెట్‌లో జింబాబ్వే ప్రపంచ రికార్డు సృష్టించింది. 20 ఓవర్లలో ఏకంగా 344 పరుగులు చేసింది. టీ20 ప్రపంచ కప్ సబ్ రీజినల్ ఆఫ్రికా క్వాలిఫైయర్ టోర్నీలో భాగంగా గాంబియాపై 344/4 స్కోరు సాధించి చరిత్ర సృష్టించింది. జింబాబ్వే కెప్టెన్ సికిందర్ రజా (133బీ 43 బంతుల్లో 7 ఫోర్లు, 15 సిక్సులు) రెచ్చిపోయాడు. ఈ క్రమంలోనే జింబాబ్వే తరఫున ఇంటెర్నేషనల్ టీ20ల్లో సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.



# ఆదర్శ వివాహానికి హాజరైన మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా :అక్టోబర్ :24

నల్లగొండలో అంబేద్కర్ భవన్లో కులాంతర వివహితుల సంక్షేమ సంఘం కె వి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం జరిగింది అబ్బాయి భూతం హరిప్రసాద్, కులం ఎస్సీ మాల,గ్రామం గర్నెకుంట,మండలం పెద్దవూర,అమ్మాయి కొర్దాల రాజేశ్వరి, కులం బిసి వడ్డెర, గ్రామం నోముల, మండలం నకిరేకల్ వీరి యొక్క ఆదర్శ వివాహానికి హాజరైన మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఎం కె ఎస్ జాతీయ అధ్యక్షులు, బైరి నరేష్, నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను తదితరులుపాల్గొన్నారు



# బెల్లంపల్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ గారి పేరు పెట్టాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





గురువారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జయం కలెక్టర్ మోతిలాల్ కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి మూడు పర్యాయాలు ఆసిఫాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు శాసన సభ పక్ష నాయకునిగా,మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా మొత్తం నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఈ జిల్లా నుండి ఎన్నికైన దివంగత నేత మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ గారి పేరును బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు పేరు పెట్టాలని వినతిపత్రం ఇవ్వడం అందజేసినారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాస్,జోగుల మల్లయ్య, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు అడేపు రాజామౌళి, మిట్టపల్లి పౌలు, దేవి పోచన్న,బోంతల లక్ష్మినారాయణ,గుండ చంద్ర మాణిక్యం, బియ్యాల ఉపేందర్, చాడా మహేందర్ రెడ్డి,నాయకులు, పూజారి రామన్న, కొత్తపల్లి మహేష్, సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల మనస్సును గెలవండి.

నాణ్యత ప్రమాణాలను పాటిస్తేనే వ్యాపారానికి గుర్తింపు.
రెడ్ రోజ్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం
ప్రారంభోత్సవంలో మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి.
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో





మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, రెడ్ రోజ్ మార్ట్ సూపర్ మార్కెట్ యజమాన్యానికి వినియోగదారుల మనస్సును, మెప్పును పొందాలని సూచించారు. "నాణ్యత ప్రమాణాలను పాటిస్తామో అప్పుడే మనం వ్యాపారానికి గుర్తింపు వస్తుంది" అని ఆయన అన్నారు.గురువారం షాద్ నగర్ పట్టణం, జడ్చర్ల రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ రోజ్ మార్ట్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. షాద్ నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొంటూ, నాసిరకం వస్తువులను విక్రయించకుండా ప్రజలకు అవసరమైన, ఆరోగ్యాన్ని కాపాడే నాణ్యమైన వస్తువులను విక్రయించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా, సూపర్ మార్కెట్ నిర్వాహకులను అభినందించారు. సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీని యాజమాన్యం పూలమాలలు, శాలువలు మరియు జ్ఞాపికతో ఘనంగా సత్కరించింది.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తాడోపేడో తేల్చుకుంటాం

నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఙబొజ్జ చిన్న మాదిగ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ జిల్లా :అక్టోబర్ :24

నల్గొండ జిల్లా నిడమనూరు మండల%శీ% వల్లభాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతున్న నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ, రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి విడనాడి ఎస్సీవర్గీకరణ తక్షణమే అమలు చేయాలని అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే తెలంగాణ లో మొదటగా వర్గీకరణ, నేనే చేస్తా అని మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి. మాదిగ జాతిని వంచిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు.ఈ నెల 29 న నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే మాదిగ ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సదస్సుకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా నిడమనూరు మండలంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు నిరుద్యోగులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఇరుగంటి శ్రీను, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోవింద్ రమణయ్య, పేరుపాక జానయ్య ఈ,శ్రీను బొల్లంపల్లి వెంకన్న,జొన్నలగడ్డ సత్తయ్య, ఇనుగంటి రమణయ్య, మైసయ్య ,ఇరగంటి అశోకు ,ఇరుగంటి వెంకన్న.తదితరులు పాల్గొన్నారు



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు మేలు.



పాల్గొన్న శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 24:

మెదక్ జిల్లా.నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండల కేంద్రంలో పాక్స్ ఆధ్వర్యంలో పెద్ద గొట్టుముక్కుల మరియు శివంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి. పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సుధీర్ రెడ్డి, సులోచన ధర్మారెడ్డి మాజీ ఎంపీటీసీ పెద్ద గొట్టుముక్కుల, నవీన్,వీరేష్, బలవంత రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, గోమారం మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మండల సీనియర్ నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి, కడ్తాల్ మధ్యలోని అడవి రోడ్డు పనులు పూర్తి చేయాలి

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఢ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారారు తప్ప వ్యవస్థలో మార్పులు జరగలేదని. పల్లెలోని ప్రజలు బాగుపడలేదని, సంవత్సరం కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడేసిన గొంగడి అక్కడే ఉందని, కొన్ని సంవత్సరాలు గడుస్తున్న రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ,తలకొండపల్లి మరియు కడ్తాల్ రోడ్డుకు మోక్షం కలగడం లేదని ఉప్పల ఉప్పల వెంకటేష్ అన్న గారు ఆరోపించారు.ఈ రోడ్డు మార్గంలో రోజుకు కొన్ని వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతున్న ప్రస్తుత రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్న వారు మరియు అధికారులు గానీ ఈ అడవి మార్గంలో ఉన్నటువంటి రోడ్డుని పూర్తి చేయాలని సోయి గాని,రోడ్డు వేయాలనే చిత్తశుద్ధిగాని లేదని తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆరోపించారు, ఎన్నోసార్లు రోడ్డు సమస్యగా ఉందని ప్రజా ప్రతినిధుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యమని, తక్షణమే తలకొండపల్లి నుండి కడ్తాల్ వెళ్లే మార్గంలోని అడవి రోడ్డుని బీటీ రోడ్డు వేసి పెండింగ్ లోనే పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మార్గం మధ్యలో కృంగి ఉన్న రోడ్డును మరియు గుంతలు పడ్డ కల్వర్టు చూపిస్తూ ప్రభుత్వం తక్షణం స్పందించి రోడ్డు పనులు చేయాలని ఉప్పల వెంకటేష్ అన్న గారు డిమాండ్ చేశారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ లో పలు రైళ్ల హాల్టింగ్ మరియు ఇజ్జత్ పాస్ పునరుద్ధరణ చేయాలి - మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

**ప్రజా గొంతుక/ కేసముద్రం /అక్టోబర్/ 24**



సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సౌత్ సెంట్రల్ రైల్వే %+వీ% అరుణ్ కుమార్ జైన్ గారి ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ మరియు ఎంపీలు రఘురాం రెడ్డి,కడియం కావ్య మరియు ఇతర ఎంపీలు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ రైళ్ల హాల్టింగ్,కొత్త రైల్వే లైన్, రైల్వే అండర్ బ్రిడ్జిలు,ఇజ్జాత్ పాస్ మరియు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో తిరువనంతపురం-రప్తి సాగర్, గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్, గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్, ఏపీ ఏసీ ఎక్స్ప్రెస్, వందే భారత్ ఎక్స్ప్రెస్ కేసముద్రం రైల్వే స్టేషన్లో : గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు.రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని కోరారు.నెక్కొండ రైల్వే స్టేషన్ లో ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, శాతవాహణ ఎక్స్ప్రెస్, చార్మినార్ ఎక్స్ప్రెస్, నవజీవన్ ఎక్స్ప్రెస్, షిరిడి ఎక్స్ప్రెస్, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు...తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్ 79 ఎస్ నెంబర్ 428/10-12 వద్దా అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని తెలిపారు...డోర్నకల్ రైల్వేస్టేషన్లో పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, కోణార్క్ ఎక్స్ప్రెస్, నాగర్సోల్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు...మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో తాము ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు.వారితో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,జూలకంటి సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు...

# క్రీడా జీవితంలో విద్యార్థులు సత్తా చాటాలి

**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%బాచీ% రెడ్డి)**
**కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు**




జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య(యస్,జీ,ఎఫ్ ఐ) రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 68వ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%బాచీ% రెడ్డి), జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు స్థానిక సీఐ శివప్రసాద్, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ 68వ ఎస్ జిఎఫ్ఐ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నీకి కడ్తాల మండల కేంద్రం ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన, ఈ టోర్నీలో పాల్గొనబోయే రంగారెడ్డి జిల్లా 27 మండలాలకు చెందిన వివిధ పాఠశాలల అండర్ 14 మరియు 17 విద్యార్థిని,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని తద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉంటాయని సూచించారు. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్య మరియు క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించే విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జంగయ్య, బటర్ఫ్లై పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్,పీఈటీలు భీముడు, చంద్రమోహన్ ఉపాధ్యాయులు మల్లయ్య, వివిధ మండలాల పిఈటిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జి ఓ 29 వెంటనే రద్దు చేయాలి

**తీగల శ్రీనివాస్ రావు మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డ్ గ్రహీత ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా అక్టోబర్,25. 2024.**



ఎస్సి,ఎస్ టి, బి సి, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన ఓ సి అభ్యర్థులకు అన్యాయం చేసే విదంగా తెచ్చినటువంటి జి ఓ నెం:29 ని వెంటనే రద్దు చేయాలని మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డ్ గ్రహీత తీగల శ్రీనివాస్ రావు అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి కి ,సుప్రీం కోర్టు తీర్పు కు వ్యతిరేకంగా ఉన్న ఉన్న జి ఓ 29 ని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని మీడియా సమావేశంలో తెలిపారు.ఎస్సి, ఎస్ టి, బి సి, మైనార్టీ, ఈ డబ్ల్యు ఎస్, అభ్యర్థులకు అన్యాయం చేసే విదంగా ఉన్న జి ఓ నెం:29 ని రద్దు చేసి అందరికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ఉండవాలిసిన రిజర్వేషన్లను తుంగలో తొక్కి అతి తక్కువ శాతం ఉన్న ఓ సి లకు ఎక్కువ శాతం రిజర్వేషన్లను కల్పించి ఇప్పటికే ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనార్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు.ఎప్పటి కైనా ప్రభుత్వం పునరాలోచించి జి ఓ నెం:29 ని వెంటనే రద్దు చేయలని తీగల శ్రీనివాస్ రావు కోరారు.

# చటాన్ పల్లి బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఎన్ హెచ్ 44కు అదనపు ఫ్లయ్ ఓవర్ ను మంజూరు చేయాలనీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికీ వినతి**
**వెంటనే స్పందించి రైల్వే జీఎంను ఆదేశించిన కిషన్ రెడ్డి**
**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**
**ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**



చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలనీ, అలాగే ఎన్ హెచ్ 44కి వెళ్ళడానికి రైల్వే గేట్ దగ్గర అదనంగా మరొక ఫ్లయ్ ఓవర్ ను మంజూరు చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డికి విన్నవించారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో జరిగిన సమావేశంలో శ్రీ వర్ధన్ రెడ్డి కిషన్ రెడ్డికి లేఖను అందజేశారు. కిషన్ రెడ్డి వెంటనే స్పందించి రైల్వే జీఎంను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, చటాన్ పల్లి బ్రిడ్జి పనులు ఆపడం వల్ల ప్రజలు ఎన్నో రోజులుగా నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. త్వరగా బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని, అదేవిదంగా ఎన్ హెచ్ 44కు వెళ్ళడానికి అదనంగా ఫ్లయ్ ఓవర్ను ప్రారంభించాలని కోరారు.ఈ అంశాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే, వారు వెంటనే స్పందించి రైల్వే జీఎంకు ఆదేశించారని వివరించారు. బ్రిడ్జి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన వెంటనే నూతన ఫ్లయ్ ఓవర్ పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నట్లు రైల్వే అధికారి తెలిపారు.

# రాష్ట్రస్థాయి సోషల్ మీడియా సమీక్ష సమావేశం

**గాంధీభవన్ లో జరిగిన ఏఐసీసీ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ యువనాయకులు**





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కాంగ్రెస్ సోషల్ మీడియా యువ నాయకులు హైదరాబాద్ గాంధీభవన్ లో ఏఐసీసీ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సోషల్ మీడియా ఇన్చార్జ్ సుప్రియ శ్రీనాటే,రాష్ట్ర ఇంచార్జ్ దీప దాస్ ముల్సి,రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,గిరిజా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్ కుమార్,పెట్టాం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కుల్కచర్ల,పరిగి సోషల్ మీడియా యువ నాయకులు భీంభాస్కర్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాల్గొనడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్చార్జి అరవింద్ రెడ్డి,జిల్లా కోఆర్డినేటర్ సత్య ప్రకాష్ రెడ్డి,సోషల్ మీడియా ఇంక్లూజర్ సర్జన్ గౌడ్,పూడూరు మండల నాయకులు పత్తి మల్లేశం, దోమ మండల్ నాయకులు శ్రీనివాస్,కుసుమ సముద్రం బాబు, కుల్కచర్ల మండల యువ నాయకులు కొడుదుటి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు**



తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో కావలి కృష్ణయ్య గట్టు ఇప్పలపల్లి గ్రామ పూర్వపు వీఆర్ఏగా ఉండి ప్రస్తుతం మిషన్ భగీరథలో విధులు నిర్వహిస్తూ తేదీ18-10-2024రోజున మరణించడం జరిగింది వారికి కుటుంబానికి సహాయం నిమిత్తం తలకొండపల్లి మండలం పూర్వపు వీఆర్ఏలుగా ఉండి ప్రస్తుతం వివిధ శాఖలో పనిచేస్తున్న వారు కృష్ణయ్య కుటుంబానికి 10500 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రమేష్, గట్టు ఇప్పలపల్లి మల్లేష్, చంద్రమౌళి, పాండు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లెనిన్ కాలనీలో డాక్టర్ శ్రీధర్ వైద్యాధికారి చర్ల ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం నిర్వహించడం జరిగినది. ఆరోగ్య శిబిరం లో వివిధ చిరు వ్యాధులకు వైద్యం అందించటం జరిగినది.డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఎవరైనా జ్వరంతో బాధపడుతుంటే అశ్రద్ధ చేయకుండా వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రం కి రావాలని అక్కడ అన్ని రకాల పరీక్షలు మరియు వైద్యం అందుబాటులో ఉంది గనుక ఎవరు ప్రవేట్ హాస్పిటల్ ని ఆశ్రయించొద్దని తెలియ జేశారు.దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్,హెల్త్ అసిస్టంట్ నరసింహారావు,మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ గీత,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్ అక్టోబర్:24 హాలియా**



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పురపాలక సంఘం హాలియా కార్యాలయ ప్రాంగణంలో దీపావళి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు అయిన స్త్రీలకు సొంత ఖర్చు పెట్టి ఉచితంగా చీరలు పంపిణీ చేసిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ అనంతరం ఆయనకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది. ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్ రెడ్డి , వైస్ చైర్ పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంక రెడ్డి, 6 వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు గౌని రాజ రమేష్, 9 వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు తక్కెళ్ళపల్లి సైదులు, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న పర్సు మొబైల్ రికవరీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో నివాసం ఉంటున్న పురుషోత్తమ లలిత అనే మహిళ ఈ మధ్యకాలంలో ఒక ఆటోలో ప్రయాణ చేస్తున్న సమయంలో తన పర్స్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగినది ఈ విషయమై మణుగూరు పోలీస్ సిఐ సతీష్ కుమార్ కు ఫిర్యాదు చేయగా ఎస్సై ప్రసాద్ కానిస్టేబుల్ వెంకన్న సహాయంతో పోయిన పర్సుని ఫోను రికవరీ చేయడం జరిగినది. పర్సులో 9800 రూపాయలు ఒక మొబైల్ ఫోన్ కొన్ని విలువైన వస్తువులు ఉన్నాయని తెలియజేసిన పోలీస్ శాఖ వాటిని బాధితులకు అప్పగించడం జరిగినది.

## రెండవ ఏఎన్ఎం ల పర్మినెంట్ చేయాలి: ఎం నరసింహ డిమాండ్





రెండవ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలి
ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ లోని ఓ హెూటల్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రెండవ ఏఎన్ఎం రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా, ప్రజా వైద్య రంగంలో అత్యంత విలువైన శ్రమ చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం పట్ల ప్రభుత్వాల వైఖరి మారడం లేదని ఎం నరసింహ చెప్పారు. "ప్రభుత్వాలు వీరితో విలువైన శ్రమను చేయిస్తూ గౌరవం పొందుతున్నాయి, కానీ వీరి జీతాలు మాత్రం పెరగడం లేదు," అని ఆయన విమర్శించారు. 10 సంవత్సరాలు, 15 సంవత్సరాలుగా పనిచేసే వీరికి రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపడం బాధాకరమని, రాబోయే కాలంలో రెండవ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన తెలిపారు. రెండవ ఏఎన్ఎం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ, "శ్రామిక మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మారాలి. రెండవ శ్రమను గుర్తించి వారిని తక్షణమే పర్మినెంట్ చేయాలి," అని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 17న జరిగే రెండవ ఏఎన్ఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, దత్తు నాయక్, సామిడి శేఖర్ రెడ్డి, కే చందు యాదవ్, వడ్ల సత్యనారాయణ, పద్మ, జయమ్మ, అరుణ, మణెమ్మ, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ పోలీసుల రక్తదాన శిబిరం

### ప్రజా గొంతుక అక్టోబర్ 24 డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



పోలీసుల అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 పురస్కరించుకొని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం స్థానిక లయన్స్ భవన్లో డి.ఎస్.పి గిరిబాబు,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సిఐలు ఎస్ఐలు లయన్స్ సభ్యులు తో కలిసి ప్రారంభించారు. వంద కి పైగా దాతలు రక్తము అందించగా వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి 50 కేజీలు బరువు ఉన్న ప్రతి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం అందించవచ్చని తెలిపారు. రక్తం అందించిన వారికి ఆపద సమయంలో తిరిగి సంబంధిత బ్లడ్ గ్రూపు అవసరం ఉన్నవారికి రక్తం అందించడానికి లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని ఆపద సమయంలో రక్తం అంద అందక ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు అందుకోసమే లయన్స్ క్లబ్ ద్వారా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి గిరిబాబు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ జోన్ చైర్మన్ వన%శీ% బిక్షమయ్య, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్ లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, ఎం జె ఎఫ్ డాక్టర్ పిజే శాంసన్, చీదేళ్ల వెంకటేశ్వర్లు , పగిడిమర్రి శ్రీనివాసులు, తిప్పర్తి రుక్మారెడ్డి, వనం శ్రీనివాసులు ,నీల బుచ్చయ్య కుంచకూరి లక్ష్మణ్ కర్నాటి గోవర్ధన్, లకుమారపు మల్లయ్య,దేవరకొండ సీఐ నరసింహులు దేవరకొండ రూరల్ సీఐ సురేష్, కొండపల్లి సిఐ ధనంజయ, నాంపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్సైలు అజ్మీరా రమేష్, కోటేశ్వర్, విల్సన్ ,వెంకటయ్య ,సతీష్, రాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి



భువనగిరి అక్టోబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి

పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చేశారు వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషను.కు. తరలించారు

## మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామంలో కలెక్టర్ పర్యటన.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్. 24.24.
కలెక్టర్ గారి ఆదేశాలతో కదలి వచ్చిన ప్రభుత్వ యంత్రాంగం



మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామంలో ఈరోజు కలెక్టర్ డ్రాగన్ ఫ్రూట్ చేపల చెరువును సందర్శించడం జరిగింది కొత్తపల్లి గ్రామంలో గ్రామస్తులు తమ గ్రామంలో గల ప్రైమరీ స్కూల్లో ఒకే రూమ్ ఉన్నందున పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా గ్రామంలో ఉన్న అంగన్వాడి స్కూల్ శిధిలావస్థకు చేరుకుంది కాబట్టి అంగన్వాడి కేంద్రాన్ని అలాగే ప్రైమరీ స్కూల్ కు బిల్డింగ్ సాంక్షన్ చేయవలసిందిగా కోరడం జరిగింది దానిపై కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు వాటికి సంబంధించిన పూర్తి నివేదికలు తమకు అందజేయాలని వెంటనే అట్టి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారు కరెంట్ వైర్లు రోడ్డుపై నుండి ఉన్నవి అని ఎన్నిసార్లు కంప్లీట్ చేసినా పట్టించుకోవడంలేదని ఆ దారి వెంబడి పెద్ద పెద్ద లారీలు ఇప్పుడు వడ్ల సీజన్ కాబట్టి లోడింగ్ తో వెళ్తాయి కాబట్టి చాలా ఇబ్బందికరంగా ఉంది అని కలెక్టర్ కి తెలియజేయగానే వెంటనే రెండు స్తంభాలు వేసి రోడ్డుపై నుంచి వైర్లని దూరంగా ఉండేలా చూడాలని గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఆదేహించడం జరిగింది దీనికి కొత్తపల్లి గ్రామస్తులు కలెక్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## ఈ రోడ్డుకి మోక్షం ఎప్పుడు...?



### ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మధిర మండలం వంగవీడు స్టేజి నుండి వంగవీడు గ్రామంలోకి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టండిప్రయాణికుల ప్రాణాలను కాపాడండి అధికారులు, ప్రజాప్రతినిధులు కళ్లు తెరవండితక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని వారు కోరుతున్నారు. గతంలో కురిసినటువంటి అతి భారీ వర్షాలు కారణంగా మెయిన్ రోడ్ నుండి వంగవీడు వరకు ప్రధానంగా రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో నిత్యం ప్రయాణికులు వాహ నదారులు నానా రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. రాత్రి సమయంలో ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. సంబంధించిన ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకోకపోవడం శోషనీయం. సురక్షితంగా తమ ఇండ్లకు చేరుకునే విధంగా రోడ్లు మరమ్మతులు చేపట్టాలని ప్రజా ప్రతినిధులను ఉన్నత అధికారులను వంగవీడు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఆర్థిక సహాయం అందిస్తున్న వెంకట్రాంరెడ్డి.



### శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 24:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొంతన్ పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి బాలమ్మ గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మరణించడం జరిగింది. ఈ సంఘటన గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడుశివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి అన్నగారు వారి కుటుంబానికి అక్షరాల 6,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగరాయి వెంకటేష్, కుల వెంకటేష్, బ్యాగరి నాగరాజ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదిలా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుని పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతారా...?.

**లింగాల కమల్ రాజ్. ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**



మధిర పోలీసులు టిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షున్ని ఒక ఉగ్రవాదుల పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పటం బాధాకరమని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. మధిర నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకులు మాటలని పోలీస్లు అధికారులు రౌడీల్ల వ్యవహరించడం బాధాకరమన్నారు. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య పై కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ అధికారులను వారి చెప్పు చేతల్లో ఉంటూ అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు. చింతకాని మండలంలో లచ్చగూడెం గ్రామంలో ఓ రైతు కుటుంబానికి జరిగినటువంటి నష్టాన్ని ఈ పోలీస్ అధికారులు తీరుస్తారా అని ప్రశ్నించారు. రైతు కుటుంబంగా పార్టీ నాయకుడిగా బాధిత కుటుంబం వైపు భరోసాగా నిలబడినందుకు కక్ష సాధింపుగా పోలీస్ అధికారులు అక్రమ అరెస్టుకు కారణమైందన్నారు. వాస్తవంగా పెంట్యాల పుల్లయ్య నేరం చేసి ఉంటే నోటీసులిచ్చి అరెస్టు చేయలే తప్ప ఇలా దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడి పోలీసులు ఎక్కించుకొని పోవడం బాధాకరమన్నారు. పెండ్యాల పుల్లయ్య ప్రస్తుతం అయ్యప్ప మాల దీక్షలో ఉన్నారని ఆయన వయసు 70 సంవత్సరాలు ఉన్నప్పటికీ పోలీసుల వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ బాధితారహితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 10 ఏళు పరిపాల చేసిన కాలంలో ఇలాగే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుగా వ్యవహరిస్తూ ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడుతుందన్నారు. రాజకీయ నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ పోలీస్ అధికారులు ఎప్పుడు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుందని గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణన్ని కల్పించవలసిన పోలీస్ అధికారులే గ్రామాలలో అలజడి సృష్టించేలా వ్యవహరించటం దారుణం అన్నారు. న్యాయం కోసం పోరాడే నాయకులపై ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసి అక్రమ అరెస్టులు చేస్తే అధికారులు తగిన విధంగా మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. అధికారులు వాస్తవాలను పరిశీలించి తప్పు చేసిన వారిపై శిక్ష పడేలా పోలీసులు వ్యవహరించాలి తప్ప అక్రమ కేసులు బనాయించే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు తొత్తులుగా మారవద్దని సూచించారు. ఈ సమావేశంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాజీ రైతుబంధు కన్వీనర్ చావా వేణు, బొగ్గుల వీరారెడ్డి కురేష్ నాగబాబు అబ్బూరి రమాన్ శీలం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, మహారాష్ట్ర, చతీష్ ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం...

**మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో అలర్ట్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, చతీష్ ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో అంకిత్ గోయల్, ఐపీస్ .,డ్యూటీ , ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గడ్చిరోలి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇట్టి సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) అధ్యక్షత వహించి, రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెదట గా రామగుండం పోలీస్ కమీషనర్. ఆసిఫాబాద్ ఎస్పీ. భూపాలపల్లి ఎస్పీ. మంచిర్యాల డీసీపీ ఎస్ వి రాఘవేంద్ర రావు, ఎసిపి ఎస్ బి /ఎస్ఐబి రామగుండం రామగుండం కమీషనరేట్ ఆఫీస్ లో ఉన్న హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశం కి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం లో అధికారులు మాట్లాడుతూ... మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్ బి డబ్ల్యూ వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, మహారాష్ట్ర ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవా ల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి , కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం, అంకిత్ గోయల్ ఐపీఎస్ డిఐజి, గడ్చిరోలి, అజయ్ శర్మ డిఐజి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, అజయ్ శర్మ డి ఐ జి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, కళ్యాణ్ ఎలేసెల ఐపీఎస్ ఎస్పీ కన్కెర్, వై.పి సింగ్ ఐపీఎస్ ఎస్పీ మొహాల మన్పూర్, నీలోత్పల్ ఐపీఎస్ ఎస్పీ గర్చిరోలి, నూరుల్ హసన్ ఐపీఎస్., ఎస్పీ భాంధ్ర, ముమ్మక్క సుదర్శన్ ఐపీఎస్ ఎస్పీ చంద్రాపూర్, గోరక్ బామరె ఐపీఎస్ ఎస్పీ గొండియా కిరణ్ కారే ఐపీఎస్ ఎస్పీ భూపాలపల్లి, శ్రీనివాసులు ఎస్పి ఆసిఫాబాద్. రాబిన్సన్ గురియా ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ నారాయణపూర్, దినేష్ సింహ ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ బీజాపూర్, ఏ భాస్కర్ ఐపీఎస్ డిసిపి మంచిర్యాల, ఎం రమేష్ ఐపీఎస్ ఎడిషన్ ఎస్పి అడ్మిన్ గడ్చిరోలి, విశాల్ నాగార్గోజే డి.ఎస్.పి ఆపరేషన్ గడ్చిరోలి ,వి రాఘవేంద్రరావు ఏసిపి స్పెషల్ బ్రాంచ్ రామగుండం, రవీంద్ర భోసలే ఎస్డిపిఓ కురఖేడ, సూరజ్ జగతప్ ఎస్డిపిఓ,గడ్చిరోలి, జగదీష్ పాండే ఎస్డిపిఓ పెందరి, చైతన్యకాడం ఎస్డిపిఓ ఈటపల్లి, యోగేష్ రత్నాకర్ ఎస్ డి పి ఓ, హేడారి, అజయ్, కొకటే, ఎస్డిపిఓ అహిరి అమర్ మోహిత్, ఎస్డిపిఓ, భామ్రాగడ్,, శశికాంత్ దసుర్ కర్ ఎస్డిపిఓ, జిమలగట్ట, సందీప్ నాయక్ ఎస్డిపిఓ సిరంచ, షేరెనిక్ లోదా ఐపిఎస్., అడిషనల్ ఎస్పీ అహెరి , తదితరులు పాల్గొన్నారు.

# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి...

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి.పాలలో కొవ్వు శాతం పెంచేందుకు, వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి.ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సభ్యులు మహిళా పాడి రైతులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పిల్లలకు అందించే భోజనం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుక్కల గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్, జయ్యారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల పారిశుధ్యం పై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్నం భోజనం, అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు,తదితర వాటి విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని , బేస్ లైన్ టెస్ట్ సమర్థవంతంగా నిర్వహిస్తూ క్రమ పద్ధతిన విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులు సమర్థవంతమైన టీ.ఎల్.ఎంలను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.పూట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ సేవలను కచ్చితంగా అమలు చేయాలని, ఓపి సమయాలు వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను తనిఖీ చేసి పేషంట్ లకి అందుతున్న సేవలు అడిగి,తగు మందులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి లంబాడి తండా వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న ఐటిఐ కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు.వాతీర్ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.....

## అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు రామగిరి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



మండలంలోని బుధవారం పేట, రాజాపూర్ గ్రామాలలో సింగరేణి కోసం చేపట్టిన భూసేకరణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగుండం మండలం బుధవారం పేట రాజాపూర్ గ్రామాలలో భూ సేకరణ సంబంధించి ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తయిందని, అవార్డుల పై రైతులు అందించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలం లో మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం....

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము జిల్లా విద్యాశాఖ పెద్దపల్లి డిఎస్సి 2024 ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో సర్వీస్ రూల్స్ ,ట్రెజరీ రూల్స్ మరియు ఎఫ్ ఎల్ ఎన్,ఎల్ఐపి , మరియు తరగతి గది విద్యాభోదనా, మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది, కావునఇట్టి కార్యక్రమానికి నూతనంగా నియామకం కాబడిన ప్రతి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు 26- 10- 2024 రోజున ఉదయం 9 గంటల 30 నిమిషాలకు తప్పక హాజరు కాగలరు .ఇట్టి శిక్షణ కార్యక్రమము మిలీనియం బ్లాక్ ఎన్ టి పి సి నందు ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున డీఎస్సీ 2024 ద్వారా నియమక%శీ% కాబడిన ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పక హాజరు అయటట్టు చూడగలరు. ఒక ప్రకటన తెలియజేశారు డిఇఓ పెద్దపల్లి

# బాల్య వివాహాలు చట్టాల పై అవగాహన




ప్రజా గొంతుక /ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ తుర్కపల్లి

జిల్లా మహిళాశిశు వికలాంగుల,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అలేరు ప్రాజెక్ట్ తుర్కపల్లి మండలంలో రాంపూర్ తండా అంగన్వాడి కేంద్రంలో మహిళలకు సంబంధించిన హక్కులు,లింగ వివక్షత, బాల్య వివాహాలు, గృహహింస చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అత్యవసర సమయంలో ఉపయోగించే ఉమెన్ హెల్త్ లైన్ సెంటర్ 181,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు1098,వృద్ధులకు14567 , సైబర్ క్రైమ్ 1930 ,గురించీ వివరించారు.ఈ కార్యక్రమములో సఖి కేంద్రం సీయే లావణ్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ భార్గవి,నికిత ఫైనాన్షియల్ లిటరసీ మనీషా , జిల్లా బాలలా పరిరక్షణ కేంద్రం సోషల్ వార్కర్ శ్వేత, గ్రామ కార్యదర్శి అరుణ్,అంగన్వాడీ టీచర్ జ్యోతి రాణి, పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ చైర్ పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలలో భాగంగా స్థానిక 36వ వార్డులో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రహరి నాగరాజు, మోతుర్కారి సందీప్, రాచకొండ కృష్ణ, ఎలుగూరి రామ్మూర్తి, గుడిసె శేఖర్, గోపి, నాగేశ్వరరావు, హరీష్, నజీర్ తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా కంతి.చరణ్ కుమార్ మాదిగ ఎన్నిక




ప్రజా గొంతుక న్యూస్//

ఉద్యమంలో గత 15 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పని చేస్తూ తన పూర్తి సమయాన్ని మాదిగ జాతి ప్రయోజనాల కోసం గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఉద్యమ ప్రతి కార్యచరణను తూచా తప్పకుండా అమలు చేస్తున్నందుకు తన యొక్క కమిటీ మెంటును గుర్తించి గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు మరియు సీనియర్ నాయకుల సమక్షంలో జిల్లా ఉపాధ్యక్షులుగా.ఎన్నుకోవడం జరిగింది నా యొక్క శ్రమను గుర్తించి నా ఎన్నికకు సహకరించిన ఎంఎస్పి జనగామ జిల్లా అధ్యక్షులకు మరియు సీనియర్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్తులో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఏ నిర్ణయం తీసుకున్న జాతి ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తానని నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.అన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం..

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





పెద్దపల్లి పట్టణంలో 5,6,7 వార్డులల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక కౌన్సిలర్లు మరియు నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 5,6,7 వార్డులల్లో గురువారం రోజున (టి యు ఎఫ్ ఐ యు డి సి ) నుండి 1,75,85,000 /- రూపాయల నిధులతో సి.సి రోడ్లు మరియు సి. సి డ్రైనేజీల నిర్మాణం కోసం పలు అభివృద్ధి కార్యక్రమలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ మరియు పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులు....





నగునూరి శ్రీనివాస్ బండారి రాజ్ కుమార్
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో పెద్దపల్లి జిల్లా వాసులు నగునూరి శ్రీనివాస్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మరియు బండారి రాజ్ కుమార్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బైరశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో జరిగిన మీసేవ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీని నియమించి, రాష్ట్రవ్యాప్తంగా మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ ఎస్ డి కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కమిటీలో పెద్దపెల్లి మీసేవ నిర్వాహకులు నగునూరి శ్రీనివాస్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఓదెల మండలానికి చెందిన బండారి రాజ్ కుమార్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడంతో రాష్ట్ర కమిటీ లో జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా మీసేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని శ్రీనివాస్,రాజ్ కుమార్ తెలిపారు.ఈ నియామకానికి సహకరించిన పెద్దపెల్లి జిల్లా మీసేవ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత గంజాయికి బానిస కావొద్దు.డిఎస్పి రవీందర్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మణుగూరు మున్సిపాలిటీ ప్రాంతంలోని శేషగిరి నగర్ లో మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.ఈ మధ్యకాలంలో యువత గంజాయికి బానిసలు చదువుకునే విద్యార్థులే ప్రధానంగా గంజాయికి బానిసలుగా మారి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ క్రైమ్ పట్ల మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ పరిసర ప్రాంతాల్లో నిషేధిత గంజాయి అమ్మిన ఎవరైనా సేవించిన పోలీస్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్,ఎస్సై మేడ ప్రసాద్,ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్,అశ్వాపురం ఎస్సై తిరుపతి, రాహుఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జుక్కల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్.




ప్రజాగొంతుక. కామారెడ్డి/జుక్కల్ ప్రతినిధి.అక్టోబర్. 24.24.

“పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం జుక్కల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు వెపన్స్(ఆయుధాలు) పని తీరును వివరించారు. పోలీస్ సిబ్బంది విధులు, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 వినియోగించుకోవడం అనే అంశంపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై భువనేశ్వర్, ఏఎస్సై ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నర్.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు భవనలు. కాలువలు. బిల్డింగ్ లు. నాణ్యతతో

## పనులను చేయాలి. జిల్లా కలెక్టర్ ఆదేశాలు.



ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్. 24.24.

ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు, భవనాల, తదితర పనులకు ప్రతిపాదించిన పనులను నాణ్యతతో చేపట్టాలని , పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమేషనర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన వర్షాల వలన రోడ్లు, కాల్వలు, తదితర పనులకు ఆయా శాఖలు మరమ్మత్తులకు ప్రతిపాదించడం జరిగిందని, అట్టి పనులను వేగవంతం చేయాలని అన్నారు. చేపడుతున్న పనులను నాణ్యతతో నిర్వహించాలని, ప్రతీ పనికి సంబంధించిన ఫోటోలు సమర్పించాలని తెలిపారు. ఆయా పనులు పూర్తి చేసి యుటిలైజేషన్ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ కొరకు మా భూములు ఇవ్వము




/ వివిధ గ్రామాల ప్రజలు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ ఆర్డిఓ, ఎమ్మార్వో సమక్షంలో నేలపట్ల తంగడపల్లి గ్రామస్తుల నుంచి త్రిబుల్ ఆర్ కొరకు భూసేకరణ పత్రాలు సేకరణ ఉన్నందువలన రైతులు భూములు ఇవ్వడానికి ఇష్టం లేనందున బహిష్కరించి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. దివిస్ ఫార్మా కంపెనీ వలన మా భూములు లాక్కుంటున్నారు కనుక బహిరంగ మార్కెట్ రేటు ఇచ్చినట్లయితే భూమికి భూమి ఇచ్చినట్లయితే మేము త్రిబుల్ ఆర్ కు భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఇట్టి త్రిబుల్ ఆర్ పారదర్శకంగా లేదు వెంటనే అలైన్మెంట్ రాష్ట్రమంతా ఒకే విధంగా ఉండేటట్లుగా ప్రతిపాదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఇందులో దబ్బటి రాములు గౌడ్, చింతల్ దామోదర్ రెడ్డి బోరం ప్రకాష్ సందగల మల్లేశం గుజ్జుల సురేందర్ రెడ్డి చింతల సుధాకర్ రెడ్డి చింతల ప్రభాకర్ రెడ్డి జల శ్రీశైలం పబ్బు శివ గౌడ్ ఎసి రెడ్డి దామోదర్ రెడ్డి వెంకటేశం నరసింహ మల్లయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగాలు మరవలేనివి సిఐ వరగంటి రవి



పోలీస్ అమరవీరుల సంస్కరణ సందర్భంగా రక్తదానం చేసిన సిఐ వరగంటి రవి ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో గురువారం రోజున పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి వారి త్యాగాలకు ఆదర్శంగా రక్తదాన శిబిరం నిర్వహించారు, జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, ఈ రక్తదాన కార్యక్రమంలో జమ్మికుంట 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, జర్నలిస్టు సంతోష్, మరియు పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు, అనంతరం పట్టణ సీఐ వరగంటి రవి, మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ యువత కూడా ముందుకు వచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహించాలని, దేశ భవిష్యత్తు కోసం యువత ఎప్పుడూ ముందుండాలని అన్నారు...

# ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరం గ్రామంలో మహిళలకు మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ముదిరాజ్ భవన్ లో ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం గురువారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క శిక్షణ శిబిరాన్ని ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి చేతుల మీదుగా గ్రామ మహిళల సమక్షంలో ప్రారంభించడం జరిగినది. ఫౌండేషన్ చైర్మన్ బొజ్జ సంధ్యారాణి సహకారంతో కోఆర్డినేటర్లు మేర్గు మంజుల, చాడ రమ్య ఆధ్వర్యంలో మహిల్లకు చెన్నోజు వసంత టైలరింగ్ శిక్షణ ఇస్తారనీ తెలిపారు. శుక్రవారం రోజున ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ బొజ్జ సంధ్యారాణి టైలరింగ్ సెంటర్ ను సందర్శిస్తారని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కన్వీనర్ గట్టు సుధాకర్ మాజీ వార్డ్ మెంబర్ రేవల్లి స్వప్న, పాక మహేశ్వరి,పాక శ్రావణి గట్టు అనురాధ,గట్టు అనూష గుడ్డేటి జయసుధ, ప్రవలిక, గుడ్డేటి లావణ్య రసాల నవ్య శ్రీ, ,పాటి సుమలత పెంబల్ల శివాని,నీరజ,షబానా,గట్టు.ఉమ,దీపిక, దేశట్ల జ్యోతి,నందిని, పనుమటి ఇంద్రమ్మ,కొండ మమత,వరకాల. భవాని,జెనిగల మనీషా కొండ పరమేశ్వరి,అఖిల, సట్టగల భవాని తదితర మహిళలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి. జిల్లా. కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి.
కరుణాకర్. అక్టోబర్. 24.24.




వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో వానా కాలం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2,320-00 , సాధారణ రకానికి రూ. 2300-00 , సన్నారకం వడ్లకు అదనంగా రూ.500/- చెల్లిస్తున్నదని తెలిపారు. సన్నరకం ధాన్యం గుర్తించడానికి సన్నరకం ధాన్యం నింపిన బస్తాలకు ఏర్రదారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలనీ ఆదేశించారు. దొడ్డురకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కుట్టాలని సూచించారు. రెండింటినీ వేరు వేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీటి వసతి, ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటుచేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా సహకార అధికారి రాం మోహన్, డి. పి.ఎం.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ మరియు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి

# ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్స్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 301 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 80,58,000 /- (ఎనభై లక్షల యాభై ఎనమిది వేల ) విలువగల చెక్కులు పంపిణి..అనంతరం పెద్దపల్లి మండలం,పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 115 మంది లబ్ధిదారులకు 1,15,13,340 /- ( ఒక కోటి పదిహేను లక్షల పదమూడు వేల ముదు వందల నలభై) రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు నేను శాసనసభ్యుడిగా గెలిచినప్పటినుండి 1800 పైగా చెక్కులను ఇవ్వడం జరిగింది.ఈరోజు కొత్తగా పెద్దపల్లి మండలం,పట్టణంలో 115 మందికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది.దాదాపు ఈ 10 మాసలల్లో వివాహ అయిన 500 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించడం జరిగింది..అదేవిదంగా సీఎంర్ఫ్ చెక్కులను నేను శాసనసభ్యుడిగా గెలిచిన నుండి ఈరోజు వరకు సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 1800 మంది పేదలకు సీఎంర్ఫ్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది.సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు పెద్దపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు..గత ప్రభుత్వంలో సీఎంర్ఫ్ లో అవినీతి జరిగిందనే ఉద్దేశంతో ఆన్లైన్ సిస్టంలో దరఖాస్తు చేయడం జరుగుతుందాని ఈ సందర్భంగా తెలిపారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తుక్కుగూడ బహిరంగ సభలో 6 గ్యారంటీలను ప్రకటించడం జరిగింది.పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి మీరంతా ఆశీర్వాదించడం జరిగింది.. ఆనాడు నేను కూడా నియోజకవర్గంలో సంవత్సర కాలం ముందునుండి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్జన్న అనే కార్యక్రమంతోని నియోజకవర్గంలో 80% గ్రామాలను తిరగడం జరిగింది. చాలా సమస్యలు ప్రజలందరూ నా దృష్టికి తీసుకురావడం జరిగింది..ప్రధానమైన సమస్య రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు లో వడ్లు కటింగ్ కావడం జరుగుతుందాని క్వింటలకు 15 కిలో కటింగ్ చేస్తున్నారు అని ప్రతి రైతు సోదరులు సోదరిమానులందరు నా దృష్టికి తీసుకురావడం జరిగింది.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కటింగ్ లేకుండా చేయడం జరిగింది.మీ విజ్జన్న ఎన్ని రోజులు,సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉంటే అన్ని రోజులు ఏ రైతుకు గాని గింజ కటింగ్ లేకుండా చూసే బాధ్యత నాది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు.గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ?500 /-రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు,మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు అన్యాయం జరగనివ్వను...

ధాన్యం కొనుగోలు లో కోతలు విధిస్తే సహించేది లేదు..
ఎమ్మెల్యే విజయరమణా రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :










పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గురువారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికీ తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని గౌరవ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారి 21వ అఖిల భారత పశుగనన తెలంగాణ వారి వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు మరియు పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుస్టేషన్ ను సందర్శించిన గాయత్రి విధ్యానికేతన్ విద్యార్థులు.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ ఏ సి పి జి కృష్ణ ,గాయత్రి విద్యనికేతన్ విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ,, పోలీసులు విధి నిర్వహణలో చేసే కార్యక్రమాలు అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రిసెప్షన్ నీస్టు నుండి మొదలుకొని వివిధ కేసులకు సంబంధించిన రిజిస్టర్లు, వివిధ కేసుల్లో నేరం చేసిన నిందితులు తప్పించుకోకుండా ఉండేందుకు లాకప్ లో భద్రంగా ఉంచేందుకు వీలుగా లాకప్ లు ఉపయోగపడతాయని,మరియు ఆయుధాల గురించి సమాచారం అందించారు పోలీస్ హెూంగార్డ్ సిబ్బంది నుండి మొదలుకొని ఉన్నత స్థాయి డిజిపి అధికారుల హెూదాల ను విద్యార్థులకు ఏసిపి గజ్జి కృష్ణ వివరించారు. అదేవిధంగా విద్యార్థి దశలో గురువులు నేర్పించి పాఠాలను శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా నేటి సమాజంలో నిత్యం సైబర్ క్రైమ్ నేరస్తులు వివిధ మెసేజ్ ల రూపంలో, అనేక గిఫ్ట్ ల రూపంలో మెసేజ్ లు పంపుతున్నారని, ఆ మెసేజ్ లు వచ్చినప్పుడు మీరు కానీ, మీ తల్లిదండ్రులు కానీ ఆ మెసేజ్ లపై క్లిక్ చేయకుండా తద్వారా ఆర్థికంగా నష్టపోకుండా వివరించాలని ఏసిపి వివరించారు.ఎలాంటి ప్రలోభాలకు ప్రలోభాలకు లొంగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అంతేకాకుండా గంజాయి, డ్రగ్స్, లాంటి మత్తు పదార్థాల నుండి విద్యార్థులు బాల్య దశ నుండే మత్తు పదార్థాలకు లోబడకుండా అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎక్కడ నేరం జరిగిన వివిధ ప్రాంతాల్లో అల్లరి మూకలు అనేక సమస్యలు సృష్టించే సమయాలను అక్కడికి పోలీసులు చేరుకొని ప్రజలకు ఎలాంటి ప్రాణ , ధాన , మాన నష్టాలు కలగకుండా చూసేది పోలీసులు అని ఎసిపి గజ్జి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కొండపాక ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ఎస్సై లక్ష్మణరావు, పాల్గొన్నారు.

# డిసెంబర్ వరకు వేయ్యి ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**







పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం నూతనంగా 324 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు ప్లాంటేషన్ చేయడం జరిగిందని, మరో 350 ఎకరాలలో ప్లాంటేషన్ చేయడానికి సన్నద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నాటికి పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు మొక్కల ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డీడీలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డీడీలు సమర్పించిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, ఏడిఏ కాంతారావు, హార్టికల్చర్ అధికారులు జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ

## నాగార్జునసాగర్ 20 గేట్లు ఎత్తివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్:అక్టోబర్ :24 నాగార్జున సాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది దీంతో ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది నాగార్జునసాగర్ డ్యాం 20క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు ఈ సీజన్ లో తొలిసారిగా ఆగస్టున 5 క్రస్ట్ గేట్లతో నీటిని విడుదల ప్రారంభించగా ప్రాజెక్టు వరద పోటెత్తడంతో సెప్టెంబర్ 19 వరకు కొనసాగింది 2 విడతల్లో 435 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశారు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం నీటి నిలువ 590 అడుగులు ఉంది సాగర్ జలాశయానికి వచ్చే ఇన్ఫ్లో ఆధారంగా క్రస్ట్ గేట్లతో నీటిని విడుదల చేపడతామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు అల్పపీడన ప్రభావంతో ఎగువన కురిసిన వర్షాలకు శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది కృష్ణానది ఎగువన భారీ వర్షాలు కురుస్తుండడంతో మరోసారి కృష్ణమ్మ పరుగులు పెడుతుంది కర్ణాటకలోని మూడు రోజుల నుంచి విస్తారంగా వానలు పడడంతో కృష్ణ, తుంగభద్ర ,నదులకు వరద పోటెత్తింది దీంతో శ్రీశైలం, నిండు కుండలా మారింది నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది పైనుంచి వరద ప్రవాహం వస్తున్న నేపథ్యంలో ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తోంది ఈ నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు ఈ సుందర దృశ్యాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చారు

# నేడు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక
బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మధ్యాహ్నం రెండు గంటలకు పంపిణీ కార్యక్రమం ఉన్నందున లబ్ధిదారులు మాజీ ప్రజప్రతినిధులు కార్యకర్తలు రైతు వేదిక వద్దకు రాగలరని మాజీ కో ఆప్షన్ మెంబర్ షబ్బీర్ అహ్మద్ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకం పేదింటి కష్టాలను మాజీ సీఎం కేసీఆర్ తీర్చాడని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను ఇప్పటికీ ఆడబిడ్డకు మేనమామగా ప్రజలకు గుర్తుంచుకుంటున్నారని అన్నారు.

# అక్రమ ఇసుక రవణను అరికట్టండి

ప్రజా గొంతుక అక్టోబర్ 24
అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముకమామిడి పంచాయతీ లో కొంత కాలం నుండి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు ట్రాక్టర్లతో సమీప ముకమామిడి పంచాయతీ రెవిన్యూ పరిధిలో గల వాగుల నుండి మరియు కాలువల నుండి నాసిరకమైన ఇసుకను రాత్రి సమయంలో అక్రమంగా ఏకలవ్య స్కూల్ నిర్మాణానికి రవాణా చేస్తున్నారు అని,గత కొంతకాలం నుండి అక్రమ నాసిరకం ఇసుక రవాణా జరుగుతున్నది.ఈ విషయమై అనేకసార్లు తెలియపరిచిన వారిపై ఎటువంటి చర్య తీసుకోక పోవడంతో అనేక అనుమానాలకు దారితీస్తున్నాయి అని,ఈ విషయాన్ని పై సంబంధిత అధికారులకు తెలియపరిచిన అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోకపోవడంతో పంచాయితీ ప్రజలకు అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అక్రమంగా నాసిరకం ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల యజమానులను అడిగితే మాకు ఎమ్మెల్యే పర్మిషన్,ఎమ్మార్వో పర్మిట్ ఇచ్చారు అందుకనే తోలుచున్నామని పంచాయతీ ప్రజలకు నమ్మబలికారు. పంచాయతీ ప్రజలు నిజమేనని నమ్మడంతో ఈ అక్రమ రవాణా యదేచ్ఛగా జరుగుతున్నది కాబట్టి అక్రమ రావణా ను ఇప్పటికైనా ఆపాలని.ఏకలవ్య స్కూల్ నిర్మాణానికి ముకమామిడి రెవిన్యూ పరిధిలో ఉన్న చుట్టుపక్కల వాగుల కాలువల నుండి అక్రమంగా నాసి రకమైన ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అరికట్టాలని నాసిరకం ఇసుకతో ఏకలవ్య స్కూల్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ అధికారులపై చర్య తీసుకోవాలని.ముకమామిడి పంచాయతీ పీసా కమిటీ కార్యవర్గ సభ్యులు ములకలపల్లి మండల తహసిల్దార్ జి పుల్లారావు కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మూకమమిడి పెసా ఉపాధ్యక్షులు పొడియం ప్రేమ్ కుమార్,కార్యదర్శి సున్నం వీరస్వామి,మెచ్చ నాగేష్,పున్నెం నవీన్,తర్సం చిట్టిబాబు,కాక బాబూరావు,భూక్యా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లింగోజిగూడెం స్టేజ్ వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బ్యాంకు నుండి ఋణాలు ఇప్పించి, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా చౌటుప్పల మున్సిపాలిటీ యందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)ఆధ్వర్యంలో లింగోజిగూడెం ఏ ఎల్ ఎఫ్లో జై హనుమాన్ సంఘానికి 4.00 లక్షల రూపాయలు ఏపీజీవీబీ బ్యాంకు నుండి ఋణ సదుపాయం కల్పించి, ఆ సంఘ సభ్యురాళ్ళు అయిన ఎస్ దీప, టి శిరీష లతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయించనైనది. చైర్మన్ మాట్లాడుతూ మహిళలు అందరు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని,మహిళలు అభివృద్ధి పథం లో నడవాలని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, మెప్మా టిఎంసి బి.కవిత, నాయకులు ఆవుల యేసు,వీరమల్లసత్తయ్య,ఆర్పీలు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // నల్లగొండ జిల్లా//అక్టోబర్:24




పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచేంత వరకు పోరాటాలు చేస్తాం. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్హాలియా. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని గొప్ప ఉపన్యాసాలు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర ఉన్న విద్యాశాఖ నే సరైన మార్గం లో నడవకుంటే మిగతా శాఖల పని ఏవిధంగా వుంటుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయకపోతే పేద మధ్యతరగతి విద్యార్థులు పై చదువులు ఎలా సాధ్యమన్నారు అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని అన్నారు.రాష్ట్రంవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి డిమాండ్ చేశారు.ఇప్పటి వరకు హాస్టల్ విద్యార్థులకు గత బిఆర్ యస్ ప్రభుత్వం అందించి మెనూ మాత్రమే అందిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో, గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించకుండా నాసిరకమైన బియ్యాన్ని అందిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.హత్యలు అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు చేసిన ఖైదీ లకు 87రూపాయలతో భోజనం అందిస్తుంది ప్రభుత్వం ఈ దేశానికి కాబోయే బావి భారత పౌరులకు రోజుకు33రూపాయాలతో మూడు పూటలా భోజనం ఏవిధంగా సాధ్యమో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగిందిరాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులు 3వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు 950రూపాయాలు8వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు 1050రూపాయాలు ఇంటర్ డిగ్రీ పిజి కళాశాల విద్యార్థులకు 1500రూపాయాలతో మూడు పూటలా భోజనం ఏవిధంగా సాధ్యం అవుతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతామనేసి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చెప్తున్నా నీటికి జీవో కాఫీ విడుదల చేయకపోవడం దీనికి నిదర్శనం అన్నారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులు అర్ధాకలితో అలమటించకుండా వుండాలన్నా పేద విద్యార్థుల చదువులు ముందు కు పోవాలంటే వేంటనే మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి, బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ని తక్షణమే విడుదల చేయాలి అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగంపైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించాలని నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేలూ కోల్పోందుకు రేపటినుండి రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలియజేశారు విద్యార్థులతో చెలగాటం ఆడితే ఈ ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్టకట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ చందు సాయి వర్షిత్ నాగరాజు అనిల్ మనోజ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# వరిధాన్యం కొనుగోలు సేకరణ కేంద్రం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్లో మరియు వలిగొండ రోడ్డులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకరా పరపతి సంఘంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అన్నారు ఇందులో భాగంగా రైతు పండించిన ప్రతి గింజను చివరి వరకు కొనాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నది అని అన్నారు.రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది దేశం బాగుంటేనే మన ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉంటది అన్నారు. అదేవిధంగా గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా రైతులు రుణాల బారిన బడి నష్టపోతున్నారు అనే ఆలోచనతో ఏ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రెండు లక్షల మాఫీని చేసిన ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. కొన్ని అవకతవకల వల్ల రుణమాఫీ కానీ రైతులను కూడా ప్రభుత్వం ఆదుకుని రైతు రుణమాఫీ చేస్తుందని తెలియజేశారుమునుగోడు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్న స్థానిక శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రతి రైతు సంతోషంగా ఉంటున్నారని అన్నారు .రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అందరూ మీ వెంటే ఉంటారు నాతోపాటు ప్రజా ప్రతినిధులు మీకు అండగా ఉండి అన్ని విధాలుగా సాయసహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డి సి ఓ శ్రీధర్,ఎమ్మార్వో హరికృష్ణ, ఏవో ముత్యాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహగౌడ్,కౌన్సిలర్స్ ఎండిబాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్, నాయకులు బొబ్బిల్ల మురళి, సురకంటి వెంకటరెడ్డి, ఊదరి నరసింహ, ఆవుల యేసు, ఎండి యేజాస్, బండమీది వెంకటేష్, ఊదరి యాదయ్య, బొంగు మల్లేష్,దుబ్బాక శశిధర్ రెడ్డి, బొరం నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ వద్ద సెంట్రింగ్ డబ్బాలు అపహరణ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 24:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో సెంట్రింగ్ డబ్బాలు చోరీ ఆయసంఘటన అర్ధరాత్రి చోటు చేసుకుంది. తూప్రాన్ నర్సాపూర్ హైవే పక్కన పోలీస్ స్టేషన్ కు దగ్గరలో శివంపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. స్లాబ్ వేసేందుకు సెంట్రింగ్ డబ్బాలు ఆలయ నిర్మాణం పనుల వద్ద ఉంచారు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 100 సెంట్రింగ్ డబ్బాలు చోరీ చేశారు . ఆ విషయమును ఉదయం గుర్తించిన మేస్త్రి రాజు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# విద్యార్థులు పట్టుదలతో చదువాలి



ఎమ్మెల్యే మరియు కలెక్టర్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ అందించిన పాఠశాల చైర్మన్ దండు లక్ష్మి ఆంజనేయులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు పాఠశాల చైర్మన్ దండు లక్ష్మి ఆంజనేయులు టై బెల్టు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచి పట్టుదలతో చదుకొని జీవితంలో ఉద్యోగ రీత్యా స్థిరపడాలని అన్నారు.మంచి మనసుతో విద్యార్థులకు టై, బెల్టులు డొనేషన్ చేసిన పాఠశాల చైర్మన్ దండు లక్ష్మీ ఆంజనేయులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాఠశాల అభివృద్ధికై తన వంతు కృషి తప్పకుండ చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాలను సందర్శించి పలు సమస్యలపై ప్రధానోపాధ్యాయులు శంకర్ తో విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామ పెద్దలతో చర్చించడం జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం...

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు గురువారం కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 28 లక్షల 4వేల రూపాయల విలువ గల 72 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్ప నర్సయ్య ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ వార్డు కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు సంఘ లింగం మ్యాకల నర్సయ్య ఎంభేరి సత్యనారాయణ చిటిమేల్లి రంజిత్ గుప్తా రిజ్వాన్ పాషా ఏ ఆర్ అక్బర్ సోగ్రాభి చిలువేరి విజయ్ తెడ్డు విజయ్ రూపాలత అశోక్ శ్రీరాముల అమరేందర్ కండ్లె నరేష్ జగనాథ్ లక్ష్మణ్ వాసిద్ ఆయుబ్ నర్సయ్య కరుణాకర్ రావు నరేష్ నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సివిల్స్ ర్యాంకర్ (ఐపిఎస్) ఏనుగు శివ మారుతీ రెడ్డిని సన్మానించిన జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

ఇటీవల సివిల్స్ లో సత్తా చాటిన కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివ మారుతీ రెడ్డి (ఐపిఎస్) ఆల్ ఇండియా సివిల్స్ లో 132 వ ర్యాంక్ సాధించి కోరుట్ల మండల ఖ్యాతిని పెంచిన ఆయనను గురువారం అయిలాపూర్ గ్రామంలోని వారి స్వగృహంలో జర్నలిస్ట్ కాశిరెడ్డి వెంకట్ రెడ్డి  కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించారు. అనంతరం జర్నలిస్ట్ వెంకట్ రెడ్డి మారుతీ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వారితో ఉన్నా అనుబంధం గురించి మాట్లాడుతూ శివ మారుతి రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# జనగామ జిల్లా మాష్టి కుల నూతన కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని రమాదేవి ఫంక్షన్ హాల్ లో మాష్టి కుల నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు గా బత్తిని యాదయ్య అలాగే ఉపాధ్యక్షులు గా నాగిల్ల అంజి మరియు కార్యదర్శిగా నాగిల్ల కృష్ణ,కోశాధికారిగా బత్తిని నాగరాజును ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్నటువంటి కుల బాంధవులందరూ పాల్గొని వారి సహకారంతో కలిసి జనగామ జిల్లా మాష్టి కుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.జరగబోయే ఎస్సీ వర్గీకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ కులస్తులకు సంబంధించినటువంటి,అలాగే తమకు రావాల్సినటువంటి నిధులను వర్గీకరణలో చేర్చి మా కులము ఉందని గుర్తించి మాకు ప్రభుత్వం ద్వారా వచ్చే స్కీములు మాదిగల,మాలలు కాకుండా మాష్టిలకు కూడా ప్రత్యేక చోరవతో పథకాలు ప్రవేశపెట్టాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు  నాగిల్ల కిష్టయ్య,నాగిల్ల పెంటయ్య పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# విద్యలో పోటీపడుతూ ప్రతిభ చాటాలి, విద్యార్థి దశ చాలా కీలకమైనది:: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 24: ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థుల ను ఉపాధ్యాయులు తమ స్వంత పిల్లలుగా చూసుకోవాలని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యలో పోటీపడుతూ తమ ప్రతిభను చాటాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ జెడ్పీ హెచ్ ఎస్ కంప్యూటర్ ల్యాబ్ లో (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యంతొ  జిల్లాకు 100 కంప్యూటర్ల ను సరఫరా చేయగా) అందులో 10 కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటిడిపీఓ చిత్ర మిశ్రా తో కలిసి  రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యతో పాటు విజ్ఞానం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకో వాలని సూచించారు. విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకొని ఇతర విద్యార్థులకు పోటీపడుతూ విద్యలో రాణించాలని సూచించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య పెంచాలని, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరహాలో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణినీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పర్యటనకువచ్చినగవర్నర్.



కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చేరుకున్న తెలంగాణా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ. భద్రాద్రి జిల్లాలో తొలిసారి పర్యటించనున్న గవర్నర్ విష్ణుదేవ్ వర్మ బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో గవర్నర్ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ పీవో బి రాహుల్ ఎస్పీ రోహిత్ రాజ్ పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. అనంతరం గవర్నర్ కు గౌరవ వందనం సమర్పించిన పోలీసు అధికారులు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి మరియు అర్చక స్వాములు భద్రాచలం పర్యటనకు వచ్చిన గవర్నర్కు సాంప్రదాయపరంగా పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ ఐటీడీఏ పీవో పినపాక శాసనసభ్యులు మరియు దేవస్థానం ఈవో ఇతర అధికారులు గవర్నర్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజాగొంతుక,చౌడాపూర్:గురువారం



రోజున చౌడాపూర్ మండలంలోని మక్త వెంకటాపూర్,మందిపాల్ గ్రామాలలో అసెన్మెంట్ భూముల పర్యవేక్షణ పరిష్కారం కొరకు భూములను డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు.అనంతరం సంబంధిత రైతులతో ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...రైతులంతా సామరస్యంగా ఉన్నప్పుడే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు.రైతన్నల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు త్వరలోనే భూ సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందాలి

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:రైతులు తమ ధాన్యం అమ్మకం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు.మండలంలోని శామీర్ పేట గ్రామంలో ఐకెపి సెంటర్ కు ముఖ్య అతిథులు గా విచ్చేసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తగు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఐకేపీ సెంటర్ యొక్క నియమ నిబంధనలు ప్రకారం ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధరకు వరి ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు.సన్నరకం వడ్ల కి రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ కి రూ.500/- బోనస్ గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజక వర్గ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,మండల పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్,గ్రామ రైతులు,జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు

## చేయాలి వేతనాలు పెంచాలని...

### 28 న మండల కార్యాలయాల ముందు ధర్నాలు

### సీపెల్లి రవీందర్ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అధ్యక్షులు

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని స్థానిక పెద్దమ్మ గుడి వద్ద సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం అంబాల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ,,గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల కు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని వేతనాలు పెంచాలని, సిఐటియూ మండల కమిటీల ఆధ్వర్యంలో 28న చేపట్టే మండల కార్యాలయాల ముందు ధర్నాలు ,రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 5, 6 తేదీలలో ఇందిరా పార్కు వద్ద 48 గంటల దీక్షలు జయప్రదం చేయాలని అన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగించి మల్టీపర్పస్ వర్కర్ పేరుతో కేటగిరీలన్నింటిని రద్దు చేసిందని. ఆనాటి నుండి నేటి వరకు మల్టీపర్పస్ వర్కర్ పంచాయతీ కార్మికులు అన్ని రకాల పనులు చేయడం వల్ల ఆ పనులలో నైపున్యం లేక పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణించారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించక పోవడంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్ పేరుతో కేటగిరీలన్నింటిని రద్దు చేయడంతో చదువు, అర్హత, సీనియార్టీ ఉన్న కలం పట్టిన కారోబార్, బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని అన్నారు.వెంటనే కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని,మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కొనుగోలు కేంద్రాల్లో నే మద్దతు ధర

### కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, అర్జున్ పట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వింటాల్ వరి ధాన్యానికి రూ. 2320, సాధారణ రకం వడ్లకు రూ. 2300తో పాటు సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ ను ప్రభుత్వంకేటాయించిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, డైరెక్టర్ సింగపక కుమార్ బత్తి శ్రీనివాస్ మద్దూరు మండల్ ఎంపీడీవో





రామ్మోహన్ రావు గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఉప సర్పంచ్ సింగపాక బాలమ్మ ఏపీఎం బాబురావు సీసీ మహేందర్ తోర్ల రాజేశ్వరి సిద్దిపేట జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి , జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి చేర్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ ఎంపిటిసి కమలాకర్, కళ్యాణి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రామచంద్రం కార్యదర్శి శ్రీశైలం యువ నాయకులు సింగపక బాబు మరియు మనోజ్ వివో అధ్యక్షురాలు తాళ్లపల్లి కనక లక్ష్మి కార్యదర్శి దొంతుల సప్న వివో ఏ సింగపక లక్ష్మి మహిళా సంఘం లీడర్లు సభ్యులు మరియు గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి సురేష్ గౌడ్ సోషల్ మీడియా అర్జున్ పట్ల ఇన్చార్జి సనాది కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరుగు ప్రకాష్, శ్రీరాముల కిషన్,అరుణ్ , బాబు ,రణధీర్ పార్టీలో చేరి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని , రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జిల్లెల దయాకర్ రెడ్డి, కుక్కల రాములు, భాస్కర్ రెడ్డి ,మల్లేశం, గంగం నరసింహారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, యువ నాయకుడు ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న

## పోతుల రాములు యాదవ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన దొమ్మాట సాయిలు కుటుంబానికి శ్రీ పోతుల రాములు యాదవ్ ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు, కోక్కల కొండ బాబు ,బుడిగే రామచంద్రం, వస్పరి నర్సింలు ,కోక్కల కొండ లింగయ్య, నీల పాపయ్య ,మంత్రి సిద్ధులు, బిక్షపతి దొమ్మాట వెంకటేష్ ,శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతన్న మేలు కోరే

## కాంగ్రెస్ ప్రభుత్వం

నారాయణపురంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, నారాయణపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇది రైతన్న ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు రుణమాఫీ కాని వారికి రానున్న రోజుల్లో రుణమాఫీ అవుతుందని తెలియజేశారు. 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ తో 500 కే గ్యాస్ ,ఆరోగ్య భీమా , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రాను రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు అందించి ప్రతి పేదవారికి పథకాలు చేరే విధంగా కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఏ గ్రేడ్ వడ్లకు 2320 బి గ్రేడ్ వడ్లకు 2300, సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ తో 2800 మద్దతు ధర ఇస్తుందని అన్నారు.వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద వడ్లు విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చేయమంటే..

## కుంటిసాకులు చెబుతున్న కాంగ్రెస్

### హామీలు అమలు చేయలేకే హైడ్రా డ్రామా..

### పట్టాదారులు ఓటరుగా నమోదు చేసుకోవాలి..

### బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఖరీఫ్, రబీ రెండు సీజనులు పూర్తయినా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రూ. 15వేల పంటపెట్టుబడి మాత్రం రైతులకు రాలేదని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, రాష్ట్రంలో రుణమాఫీ ఎంతమంది రైతులకు ఇచ్చారని నిలదీశారు. రేషనుకార్డు లేదని, ఆదాయ పన్ను, తదితర కారణాలు చెప్పి అనేకమంది రైతులకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టాపాసుపుస్తకం ఉన్న ప్రతీ రైతుకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు.

### రాహుల్ గాంధీ హామీలు ఉత్తవే..

ఎన్నికల సందర్భంగా వరంగల్లో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీ పథకాల అమలు గురించి హామీ ఇచ్చారని, అందులో ఒకేఒక్క హామీ అమలువుతోందన్న ఆయన, మిగతా అయిదు గ్యారెంటీల అమలు నుండి తప్పించుకోవడానికి హైడ్రా, మూసీ నది ప్రక్షాళన పేరుతో నాటకాలుడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఇచ్చిన హామీలకే దిక్కులేదని ఎద్దేవ చేశారు.

### ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం..

రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పంటను ప్రైవేటు దళారులకు అమ్ముకునే పరిస్తితి దాపురించిందని, కొనుగోలు సెంటర్ల ప్రారంభం పేరుతో ఎమ్మెల్యేలు కాలాయాపన చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. రైతుబందు, రైతుభరోసా పథకాలు అమలు చేస్తారా లేదా అని ఆయన కాంగ్రెస్ సర్కారును సూటిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, ఠాకూర్ రాంసింగ్,శనిగరపు రమేష్, అక్కెపల్లి క్రాంతి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, ఎండి ఫహీం, మొలుగూరి రాజవీరు, జంగ చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, పుట్ట రవి, పెండ్యాల కుమార్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, కొమిరిశెట్టి రమేష్, శాతరాజు నరేష్, మోర మనోహర్, భూషనవేని శ్రీనివాస్, బండ కరుణాకర్, ఠాకూర్ సతీష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల పోలీస్ ఆధ్వర్యంలో

## గుంతల పూడ్చివేత

### ఎస్సై నరేష్ కుమార్ పర్యవేక్షణ లో మరమ్మత్తులు

ప్రజా గొంతుక / మల్యాల ప్రతినిధి

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ నుండి ఎక్స్ రోడ్డు వరకు గల దారి వర్షాల కారణంగా గుంతల మాయం కావడం వలన ప్రజలు,వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం వలన ఎస్.ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డుపై గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్. ఐ నరేష్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

